ఆంధ్రభూమి జనధర్మపత్రికా

ఆదివారం 29-11-1970

ఇక నటించను!

రెండంతస్థుల మేడపై గదిలో కూర్చున్న గారదకు-

"దేశమును ప్రేమించు మన్నా
మంచి యన్నది పెంచుమన్నా
దేశమును ప్రేమించు మన్నా"

అనే జాతీయ గీతాన్ని ఒకపురుషకంఠం పాడటం విన్పించింది.

ఆమె చిరాకుగా పెదవులు చిటించుకొంది.

అయినా పుస్తకం ముసి చెవులను కాస్త గాలికి వదలింది.

"దేశమందే మది కాదోయ్
దేశమంటే మనుషులోయ్"

ఆ కంఠ స్వరంలో పాటలో హెచ్చు తోంది. గది ప్రతిధ్వనిస్తున్నదేమ ఒక గంభీరమైన ధ్వని కూడా పాటతో పాటు వినబడుతోంది

గారద చిరాలున లేచింది పుస్తకం కుర్చీపై పడిరెప రగిరనా మేడ దిగింది. డ్రాయింగ్ రూమ్‌కు ఎదురుగా వున్నరూమ్ దగ్గరకు వెళ్ళింది వందేహం లేదు! ఆ పాట ఆ రూమ్ నుండే వస్తోం తుంది! అక్కడ పాట ఇగా హెచ్చు స్థాయిలో వినబడుతోంది

"దేశమంటే మది కాదోయ్
దేశమంటే మనుషులోయ్"

గారద అటు ఇటు చూచి, కాస్సేపు ఆలోచించి రూమ్ గొళ్ళెం గట్టిగా కొట్టింది. "ఏయ్ మిస్టర్! తలుపు తెరవన్" అంటూ పిలిచింది. శబం ఆగిపోయింది. తలుపు వెమ్మదిగా తెరచుకుంది. తళ్ళుకుం గారద లోపలికి "ఏమిటి మీ ఉద్దేశ్యం? జాతీయ గీతాలు పాడగానే నేను మిమ్ములా చెప్తానా? ఎందుకిలా కొంటె చేసు కొంటారు?" అంటూ కోపంగా అడగింది.

గదిలోని అబ్బాయి కొంటెం అదిరి పడ్డాడు,

కంఠువలుముకొని చూచాడు! కంటెహం లేదు గారదే!

"వచ్చారా! మీరు వచ్చారా? నాకు తెలి వి వచ్చారా?" అంటూ ఆనందంతో కండ్లు చెమర్చాడు వంకరలు తిరిగిన వెంట్రుకలను కత్తో దువ్వుకోబోయాడు. "మీ. వచ్చాను. మమ్మల్ను కాపాడుటకు వచ్చాను" అతను కవితంగా పలికాడు.

"మాకు పరీక్షలు దగ్గరకొచ్చాయి. మీకు పరీక్షలున్నా కదవరే! ఈ జన్మలో పాస్ కాదు. కవితం వస్తేనా చదువుకోనీ యండి ఎండకలా పాటలు పాడి డిస్టర్బ్ చేస్తారు?"

మర్యాద కోపం పొంగి వచ్చే కోపాన్ని హద్దులో వుంచుకొంటూ తీక్షణంగానే అడిగింది.

అబ్బాయి కాస్సేపుగారువడ్డాడు. "మరేం లేదు! మిమ్ములను డిస్టర్బ్ చేయాలనికాదు. జనాళ రాత్రకు కల్చరల్ ప్రోగ్రాం ఉంది. అందుకని" అంటూ బొబ్బాలా కెప్పాడు. కాలర్ సవరించుకున్నాడు. ఆ సమాధానికి ఆమె కోపం పోయింది. "ఓహ్. అదా వంకకే! అయితేమారేరంగస్థల పటులా?" అంటూ వ్యంగ్యంగా అడిగింది. "నాట కంలో ఏ పాత్రధారి మాది?" గదంతా కలయజూస్తూ అడిగింది. గదిలోని కోడకు ప్రేళ్ళాడుచున్న అర్థనగ్న దృశ్యాలనుచూచి తల త్రిప్పుకొంది. ఈ విషయం అతను గమనించలేదు. తన పాత్రనుగూర్చిన తన్మ యత్వంలో ఉన్నాడు. "నేనాంధ్ర. నేను సంపు పేపకున్నుండి. సంపులో ఉన్న దురాచార నిర్మూలనకు కంకణం కట్టుకొని నా యావశ్యకతని ధారపోసి అందుకోసం నా ప్రాణాలను కూడా ధార పోస్తానంది". అమ్మాయి ఆశ్చర్యపోయింది. అతన్ని కొప్పుగా చూచింది. దాంతో అతనికిధైర్యం కల్గింది. తన పాత్రనుగూర్చి ఇంకా ఆ అమ్మాయికి వివరించాలనే కూతూహలము కలింది "అసలు నా పాత్రగూర్చి చెప్పా లంటే బ్రైం పరిపోదంది. నా పాత్ర అంతా గాంధీజీ సిద్ధాంతాలమీద ఆధారపడి ఉంటుంది." "అలాగా" అందామె నోటో ప్రేలుచుకొని. అతను చెప్పనా పోతూనే ఉన్నాడు. "....గాంధీజీ సిద్ధాంతాలు అంటే.... అసలు గాంధీజీ ఏంచెప్పాడో మీకుతెలుసా" అంటూ ఆమె వివరించి "....మీకు తెలవకుండా ఎలా వుంటుంది లెండి" అంటూ తలవంచు కున్నాడు ఆమె "ఉహు" అంది. అడ్డంగా వంగ్రత్పింది. "అబ్బె! నాకు గాంధీజీ గూర్చి అంత డీప్‌గా తెలియదండి ఏదో అందరిమాటలో వినడమేగాని అయన అం యూల సిద్ధాంతాలు నాకు స్పష్టంగా తెలియ వండి"

ఈ మాటకు అతను ఆమెవైపు ఆశ్చ ర్యంగా చూచాడు. "నిజం! మీకు గాంధీజీ

యస్. రాంబాబు

గూర్చి తెలియదా?" అతను పెద్దగా ప్రశ్నిం చాడు.

ఆమె అమాయకంగా తల వూపింది.

"పిక్చర్ మీకు తెలుసా? వివరంగా చెప్పరూ" ఆమె గోముగా అడిగింది.

"మీకు తెలిసే వుండాలి" అంటూ చిన్నగా నవ్వింది.

అతను వికాలున నవ్వాడు. కాలర్ సవ రించుకుంటూ "డామిట్స్! ఇండియాలో పుట్టి ఇండియాలో పెరిగిన మీకు గాంధీజీ గూర్చి తెలియదంటే ఎంత ఇన్సల్ట్! ఐ మీన్ సో కారి" అంటూ విచారంగా కన్నీరు తుడుచుకున్నాడు.

ఆమె మరింతగా నవ్వు విరచుకుంది.

"నిజం లెండి ఇన్నాళ్ళ నుంచి ఎవేవో పుస్తకాలు చదివామ కాని.... నిజంగా గాంధీజీ జీవిత చరిత్ర చదవవందుకు సిగ్గు పడుతున్నాను." అంది కాలి ప్రేళ్ళు వేల రాస్తూ.

అతను గంభీరంగా అన్నాడు "పర్వా లేదు లెండి! ఇప్పటికైనా మీలో చైతన్యం కల్గినందుకు భారతదేశ పౌరుడిగా నేను దర్శిస్తున్నాను"

ఆమె మాటాడలేదు. కాస్సేపు నాళ్ళిద్దరి మధ్య మౌనరాజ్యంలేసింది చివరకు ఆమె అడిగింది. "ఇంతకూ గాంధీజీ ఎప్పుడు పుట్టారు? ఆయన యూరప్ వెళ్ళారు ? ఆయన ఆశయాలు అదర్శాలు ఏమిటి? దయచేసి వివరంగా చెప్పరూ?"

ఆమె దగ్గరలో వున్న కుర్చీపై అతని కెదురుగా కూర్చుంది. అతని సమాధానం కోసం ఎదురు చేస్తూంది. అబ్బాయి కంగారు పడాడు. "నిజంచెప్పా లంటే నాకూ అసలు తెలియవు! హిస్టరీలో చదువామనుకోండి! అయినా అసలు ఇప్పుడు ఎవరికి గుర్తుంటాయ్ చెప్పండి" అంటూ రాసి నవ్వొక్కటి బలవంతంగా నవ్వాడు. అది చూచి అమ్మాయికి నవ్వు వచ్చింది. "మీరు బాగా మాటాడుతారో" అంటూ ముసిముసిగా నవ్వింది. అతను ఆమె నవ్వును వినలేదు. పరధ్యానంగా గదిలో పచారు చెస్తూన్నాడు. సిగిరెట్ పీలుస్తున్నాడు. మళ్ళీ వాళ్ళిద్దరి మధ్య కాస్సేపు నిశ్శబ్దం!! అతనే సరసగా అన్నాడు "అసలు గాంధీజీ ఎప్పుడు పుట్టాడు? ఎటు వెళ్ళాడు? అన్నది చక్క కాదంటే గాంధీజీ ఏం పోరింగాడు? మన లను ఎలా జీవించ మన్నాడు? అన్నది ప్రధానమండి"

అతని మాట ఆమె "నిజమన్నట్లుగా" కండను తల్పింది

"బానండి" అంది నెమ్మదిగా. దాంతో అతను ఉత్సాహంగా చెప్పసాగాడు.

"గాంధీజీ వర్ష మానవ సమానత్వం కోసం కృషి చేశాడు. అబదం చెప్పకూడ న్నాడు వివక్షదన్నాడు. మానవులలో కుల మత భేదాల పనికి పోవాలన్నాడు."

అతను చెప్పటం ఆపి ఆమె వైపు చూచాడు ఆమె శ్రద్ధగా వింటోంది. "అహా ఇంకేం చెప్పాలండీ" అనట్టుగా అడిగింది.

"స్త్రీలను గౌరవించుమన్నాడు. స్త్రీలకు సమాన హక్కులు కల్పించుమన్నాడు..." అతను ఇంకేదో చెప్పబోయేంతలో "ఆపండి" అంటూ ఆమె గద్దించింది. ఆమె మొఖంలో మళ్ళీ కోపం ప్రత్యక్ష మయింది "ఓహ్ స్త్రీలను గౌరవించ మన్నాడా నాకు తలిదండ్రులుండి" అంటూ లేచినిలబడి నిజంగానే చెప్పాలండి? "అంటూ అతని వైపు సూటిగా చూచింది. అతను ఆమె కండ్లలోకి చూడలేకపోయాడు.

"గాంధీ స్త్రీలను గౌరవించమన్నాడా? మీలా ఆడపిల్లల వెంబడి పడి విడిపించ మని చెప్పలేదా? ఆడపిల్లలను రాళ్ళతో కొట్టమని చెప్పలేదా? బస్సు దిగిన అమ్మా యిని వెంబడించి ఆమె ఇంటి అడ్రసు తెలుసుకొని"....

ఆమె ఆవేశంతో అడుగుంది.

మధ్యలో జడకోపంగా విసురుకొంది.

అతనికి ఆమె ఉద్దేశ్యం అర్థమయింది కోపం వచ్చింది. "కారదా" అంటూ గట్టిగా అరిచాడు.

"మీరు నవ్వు ఇప్పుడ్ చెప్తు న్నారు. కోపంగా అన్నాడు.

ఆమె దగ్గరలో ఉన్న బెల్‌బటన్ పై పిచ్చి గీతలు గీస్తూ "ఇప్పుడ్ కాదండి! గాంధీజీ శతజయంతి ఉత్సవ వందర్భంగా మీరు నటించే డ్రామాలో ఇవన్నీ లేకపోతే నాట కం దెబ్బతిని పోతుందేమోనన? పాపం! గాంధీగారి ఆశయాలకు అన్యాయం జరుగు తుందేమోనన"... ఆమె ఆవేశంతో బిగు కోంది.

ఆమె కోపం ఆవేశం చూసి అతనికి నవ్వువచ్చింది.

"హ హ హ" అంటూ నవ్వాడు. "నిజం! మీరు నా కోసం చాలా శ్రమపడు తున్నారు" పరిహాసంగా అన్నాడు. ఆమె విర్రవీగారంగా నవ్వింది.

కొనాన్ని కప్పిపుచ్చుకొంటూ "ఇదో శ్రమా లెండి మీరు నాకోసం ఎంతో కష్టపడి ఈ "రూమ్" రెంట్ తీసుకున్నారు కదా! అందుకోసం మా నాన్నగారి మేనే జర్ నుండి ఆఫీసు హ్యూమ వరకు కాళ్ళు పటుకున్నారుకదా? అంతకంటే ఎక్కువ శ్రమ చేస్తున్నారా? ఆమె అతని మాటను త్రిప్పికొట్టింది

అతను మాట్లాడ లేదు మొఖం కంద గడ్డలా అయింది "అసలు! నీకోసం ఎన్ని కష్టాలు పడ్డావు? ఎ అమ్మాయి కోసం అంత కష్టపడలేదు" మనసం చేస్తూపచార్లు చెప్తున్నాడు సరసగా ఓ చోట ఆగి "కారదా! అసు! నీవొకటికి వచ్చినట్టు నన్ను అసు! పిలుతాను. నువ్వేమన్నా పిలుతాను" అన్నాడు. సిగిరెట్ పొగ గాలిలోకి వదిలాడు. గదిలో వున్న మంచంవైపు కదిలాడు "వింటారా?" అందామే. ఓయస్! వింటాను నువ్వు చెప్పేవన్ని వింటాను. చెప్పు "అన్నాడు తల చిన్నగా త్రిప్పుతూ

మంచంపై వాలిపోతూ. "కామ. మీరు వింటారు! మంచిమాటలు శ్రద్ధగా వింటారు మంచి పాత్రలు గొప్పగా నటిస్తారు, నాకు తెలుసు మీలో ఆశక్తి వుందని! మీరా శక్తిని భారతావని సౌభాగ్యానికే వినియోగి స్తారని కూడా తెలుసు"

అతను బెడ్‌పై మత్తుగా కదిలాడు. "పిరికుడ్! నీకన్ని తెలుసు. నా మీద్ద నువ్వు చాలా ఆసక్తి కనబరుస్తున్నావు నువ్వు నన్ను ప్రేమిస్తున్నావు కదూ?"

అతను మెత్తపై మోచేతిమంచి మోచేతిపై గడ్డం మంచి— ఆమెను మాటగా చూస్తూ ప్రశ్నించాడు.

"కామ." అందామె "నేను నిన్ను ప్రేమిస్తున్నాను"

అతను ఉత్సాహంగా లేచాడు. అతని కండ్లలో వెలుగు కన్పించింది,

ఆనందంతో "కారదా" అన్నాడు.

ఆమె వైపు కదలబోయాడు.

ఒక చిల్లె అన్నను ఎలా ప్రేమిస్తుందో- నేను నిన్ను అలా ప్రేమిస్తున్నాను నేనూ" ఆమె దృఢకంఠంతో చెప్పింది.

ఆమె కండ్లమంచి కన్నీరు కారుతు న్నాయ్.

మంచంమంది కదలబోతున్న వేణు నిశ్చేష్టుడై అలాగే మంచంపై కూలబడి పోయాడు. నరుతరుడెపోయాడు.

ఆమె అతని దగ్గరకు వచ్చింది. అతని ప్రక్క కూర్చొంది

"వేణూ" అంది. అతను కండు మూసు కున్నాడు. చెళ్ళుమన్నట్లుగా పైగ పిడాడు. "జస్ట్ వేణూ! నన్ను అన్నలా ప్రేమిస్తు న్నాను! ఏ చెల్లి మాత్రం తన అన్న చెడిపో వాలని కోరుకుంటుంది? వద్దు వేణూ! ఇక నైనా నువ్వుబాగుపడు!"

అతను అకస్మాత్తుగా ఆమె చేతులను తీసుకొని "కారదా" అంటు కన్నీరుకారుమా ఆచేతులపై తన మోమునుంచాడు

"ఎందుకు నన్నిలా పరీక్షిస్తున్నావు?" అతను ఏడ్చు వలికాడు.

నేనేం చేయాను వేణూ? నేనేం చేయాను?" ఆమె భారంగా అంది.

"మనసే నా పేమను అపారం చేసుకు నా పు. వద్దు వేణూ! నిర్వకు" అంటూ ఆమె అతని కన్నీరును తుడిచింది

వేణు"! ఇకనైనా నువ్వు బాగా చదు వుకో: రాజకీయ వాదులుకలలోపడి ఇప్పు టికి నువ్వెంతో కష్టపడి పోయావు గాంధీజీ సమాజంలో చేరి గాంధీ సిద్ధాంతాలతో డామాలో నటించాలనే నువ్వు గొప్ప వాడివనా వేణు నువ్వు 'నటనే' గొప్పదను కంటవ్నాన్ కాని నిజమ పేరు జీవితంపేరు వేణు! ఇకనైనా నువ్వు ఇనాళ్ళు నాటకాలలో నటించకు. గాంధీజీ ఆశయాలలో కర్మిం చవ అంటాలి ఉన్నత పాత్రను ధరించే అర్హతనీకు లేదు వేణూ! నీమాజలో నటించ కు. మనిషిలా మంచిగా జీవించు! అదే మహాత్ముడు చెప్పాడు వేణు".

ఆమె తన బోధ ముగించి నడవడిగా వెళ్ళిపోయింది అతను ఆమె వెళ్ళిన దిశను అలాగే చూస్తున్నాడు. కొద్దిసేపటికి నడ వీగా లేచి పిగరేట్‌ను వెలరాస్తూ "ఇక నేను నటించను" అన్నాడు.

పారిశ్రామిక సంబంధాల కమిషన్ బిల్లు ఆశయాలు, లక్ష్యాలు

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల కమిషన్ బిల్లు గత మార్చినెలలో రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టబడింది. ఆ తరువాత ఈ బిలును ఉభయశాసన సభల జాయింటు సెలెక్టు కమిటికి పంపేం దుకు జరిగింది. జాయింటు సెలెక్టుకమిటీ సభ్యులు రాష్ట్రంలోని ముఖ్య పారిశ్రామిక ప్రాంతాలలో పర్యటించి లేబరుయూనియను వాయకులు, పరిశ్రమలయజమానులు, సంఘాల నాయకులతో చర్చలుజరిపి వారి వాజ్ఞాలాలను సేకరించారు. కార్మిక రంగంలో సమస్యలు వ్యక్తులు లేబరు యూని యనులకు చెందిన కేంద్ర సంఘాలతో మరా చర్చలు జరిపి వారిసలహాలను పరి శీలించారు.

కార్మిక విషయాలను గురించి జాతీయ సంఘం చేసిన కొన్ని సిఫార్సులు ఈ బిల్లులో చేర్చబడినాయి. ముసాయిదాబిల్లును తక్కువకాకుండా పారిశ్రామిక సంబంధాల కమిషన్‌ను ఏర్పాటుచేయడమే ఈబిలు లక్ష్యమైవుంది. ఈ కమిషన్‌లో హైకోర్టు జడ్జీగా నియమించబడిన అధ్యక్షులు, కార్మికరంగంలో సుపరిచితులైన వ్యక్తులు, కార్మికసమస్యలు, పారిశ్రామిక సమస్యల విషయం క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తులు మాత్రమే నియమింపబడాలని నిర్ణయించబడింది. అర్హత యోగ్యతగల వ్యక్తులనుమాత్రమేనియమించడానికివీలుగా ఈ కమిషన్ అధ్యక్షుల ఇతర సభ్యులను ఎన్నుకొనే విషయంలో రాష్ట్ర హైకోర్టుకు సంప్రదించవలసిన ప్రతిపాదించబడింది.

యూనియనుల గుర్తింపు ప్రతిపత్తి యూని యనుల వివాదాల పరిష్కారం అవాంఛ నీయ పద్ధతులను నిర్మూలించడానికి నిర్ణ యంచేయడం, వివాదాల విషయమై తీర్పు ఇవ్వడం ముమ్మరు అధికారులు పారిశ్రామిక సంబంధాల కమిషనుకు వంక్రమిస్తాయి ఈ నిదులు నిర్వర్తించే విషయంలో కమిషనుకు సహాయపడినట్లు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు నియమింపబడతారు. వీరికి కమిషనుకు అధికారాలు ఇవ్వబడతాయి ఈ కమిషను సాధారణ సమస్యలను పరిష్కరిస్తుంది. కార్మిక వ్యాయస్థానాల వ్యక్తిగత సమస్యల విషయమై తీర్పు ఇస్తాయి.

కార్మికారం యిక్కువగా ఉన్న పట్టణాలలో ఇంకా యిక్కువ సంఖ్యలో పారి శ్రామిక సంబంధాల కమిషనుకు వంక్రమిస్తాయి ఈ నిదులు నిర్వర్తించే విషయంలో కమిషనుకు సహాయపడినట్లు ఇప్పబడినాయి ఈ కమి షను కార్యనిర్వహణ విషయంలో విచారణ అధికారులు సహాయపడతారు. వీరికి కమి షనుకు కార్మిక చట్టాలు, సంబంధిత విష యం బాగా తెలుసు. వివాదాలు నిర్ణయిం పుడు వాటిని పరిష్కరించేందుకు రికిక తగినఅనుభవంవున్నది. రాజీఅవేది. ఇరు పక్షాలను బహిరంగ చర్చి సమస్యా పరి ష్కారానికి మార్గాన్ని వెతికే ఉపకరణ మాత్రమే. అందువల్ల మన బిలులో రాజీ విషయానికి సంబంధించిన బాధ్యతలను పారిశ్రామిక సంబంధాల కమిషనుకు నప్పగించడం జరగలేదు.

ముఖ్య అంశాలు

బిలులో వున్న ఒక విశేషమేమంటే ఇరు పక్షాలు ప్రత్యక్షంగా తమ సమస్యలను ఈ కమిషనుకు నివేదించ వచ్చును. ఇందులో ప్రతిపాదించ బడింది. ప్రవేశం ఎవ్వరికి కూడా ఈ అధికారం లేదు అయితే ఈ బిలు కానవమైన తరువాత అన్ని పక్షాలకూ అధికారసంవంక్రమిస్తుంది పదవులనుంచి తొలగింపు దిష్ట్రక్షు, రిజిలిం మెంటుకు సంబంధించిన వివరాలపై వారు కార్మిక వ్యాయస్థానాలకు వెళ్ళవచ్చు వివాదాన్ని వ్యాయస్థానానికి నివేదించ డానికి ప్రభుత్వాన్ని హక్కువుంది. ప్రభు త్వం కాంత భద్రతలు వెలకొల్పు పలికి వుంటుంది. ఎక్కడైనా ఏదైనా వివాదం జరిగినప్పుడు ప్రభుత్వం కేవలం ఒక ప్రేక్షకునివలె ఉండకూడదు. కమిక వివా దాలను వ్యాయసాలకు నివేదించే అధి కారం ప్రభుత్వానికి వుండడం చాల అవసరం.

మరొక ముఖ్య విషయమేమంటే యూనియనులను తప్పని పరిగా గుర్తించ డానికి, యూనియన్ వివాదాలు. అంతర్గ యూనియన్ వివాదాలు పరిష్కరించడానికి ఇందులో కొన్ని నిబంధనలు కల్పించబడి నాయి. నిబంధనల ప్రకారం యూనియ నిజంగా సత్సంప్రదాయాలు నెలకొల్పు గా పని చేయకలుగుతుంది దానివల్ల యూనియన్‌లో అంతఃకలహాలు తక్కువగా వుంటాయి కూడా. గుర్తింపబడిన యూనియనులకు కొన్ని ప్రత్యేక హక్కులు సంక్రమిస్తాయి. యూనియన్ నిధులను సభ్యుల జీతాల మంచి కోసివేయడానికి పారిశ్రామిక యజ మానులను ఈ సంఘాలు అడుగవచ్చు. ఈ నిబంధనల్లో యూనియన్‌కూ దాని సభ్యులకూ మధ్య సత్సంబంధాలు తెగి పోయే ప్రమాదం వుంటుందని కొందరు వాదిస్తున్నారు. అయితే సభ్యులలో మంచి పనులు చేయడానికి ప్రయత్నం చేయడం లేదు యూనియన్ వారు యజమానుల పైన ఆధారపడి వుంటుంది. వీని ఎట్టివా, ఎందా వమాలు విషయంలో గుర్తించబడిన యూనియనుకు ఉగిన స్వేచ్ఛ వుంది.

రెండు యూనియనులు ఏర్పడినపుడు దేనిని వంగడం అనే ప్రశ్న ఏర్పడవచ్చు అప్పుడు ఈ కమిషను యూనియన్‌ల సభ్య త్వాన్ని పరిశీలించి అనుగుణంగా వరిగి ణన ఇస్తుంది. ఈ నిబంధన విషయమై కొంత అభిప్రాయభేదం వుంది. సభ్యత్వం పరిశీలనకు సభ్యుల రహస్య బ్యాలెట్ పద్ధతి విధానాన్ని వంపులు అనుకూలంగా వున్నాయి.

అవాంఛనీయమైన పద్ధతులు:

యజమానులు, లేబరుయూనియనులు కార్మికులు అవాంఛనీయమైన పద్ధతులు అనుసరించకుండా ఈ బిలులో ఒక నిబం ధన చేర్చబడింది ఈ బిలులోనిషెడ్యూ లులో అవాంఛనీయ పద్ధతులు పేర్కొనబడి వున్నాయి వీటిని అనుసరించడం నిషేధించ బడింది. అవాంఛనీయ పద్ధతులనుగురించి వ్యాయనిర్ణయం జరపడానికి పారిశ్రామిక సంబంధాల కమిషనుకు కార్మిక వ్యాయ స్థానాలకు అధికారాలు ఇవ్వబడినాయి. సామూహికంగా అవాంఛనీయ పద్ధతులు అనుసరించడం జరిగినట్లయితే వాటిని పారిశ్రామిక సంబంధాల కమిషను విచా రణచేస్తుంది. వ్యక్తగత విషయంలో ఈ సమస్యలు ఏర్పడినట్లయితే వాటిని కార్మిక వ్యాయసాలు పరిష్కరిస్తాయి. ఈ విష యంలో ఇచ్చిన తీర్పులను అమలుపరచ నట్లయితే శిక్షఇవ్వడం జరుగుతుంది.

బిలులోని 20వ క్లాజును గురించి లేబరు యూనియనులు తీవ్ర విమర్శకులయ్యాయి. ఈ క్లాజు ప్రకారం లేబరు యూనియనులు అవాంఛనీయ పద్ధతులను అనుసరించినట్లయితే వాటి నిరసనను రద్దుచేయడానికి కమిషనుకూ. కార్మికవ్యాయస్థానానికి అధి కారం వుంటుంది. అంతేకాకుండా యూని యన్ నాయకులను నిర్దిష్టకాలం వరకువారు పదవులలో వుండడానికి అనర్హులుగా ప్రక టించడానికి వీటికి అధికారం వుంటుంది. యజమాని విషయంలో కనీసపరిహారం చెల్లించడంలేక కార్మికులను తగినఉద్యోగం లేకుండా తీసుకోవడంవంటి శిక్షలు విధించ బడతాయి. యూనియనుల విష యంలో వాటి గుర్తింపు రద్దుకావడమే కాకుండా వాటి నాయకులు పదవులలో ఉండ డానికి కూడా వీలుండదు. ఇది శిక్షను రెండంతలు చేసినట్లవుతుంది అని ఒక విమర్శవుంది. అయితే బాధ్యతతో వ్యవహ రించే భావన కలగజేయడమే ఈ క్లాజు ఉద్దేశం. యూనియనుల పరిగణనను రద్దు చేసే పరిస్థితులు ఏర్పడినపుడు హైకోర్టు జడ్జిహోదాగల వ్యక్తులతో కూడిన ఈ ఉన్నతాధికార సంఘం సమస్యను అమూ లాగ్రంగా పరిశీలించి తగిన తీర్పు ఇస్తుంది. అయితే యూనియన్ ఆఫీసు కార్య కర్తలు చేసినట్లయితే యూనియన్‌పరిగణను

(మిగతా 6వ పేజీలో)

శ్రవణకుమార్,
లేబర్ కమిషనర్

కేన్సరు అంటురోగమా?

వైరస వలన కేన్సరు కలుగుతున్నదనే సిద్ధాంతం కాల క్రమంలో ఉంది. ప్రాణహాని కలిగించే ట్యూమర్లకూ, సూక్ష్మ దర్శినికి కూడా దొరకని రోగ కారణ శీవాలకూ సంబంధం ఉన్నదని ఈ శతాబ్ది ఆరంభంలోనే వినబడింది. కోళ్ళలో కనిపించిన లుకేమియాకు వైరసే కారణమని 1908లో నిరూపించ బడింది మూడేళ్ళతరువాత కోళ్ళలో వచ్చే పొర్కో మాకుకారణమైనవైరసను రౌస్ కనుగొన్నాడు. తరువాత తరువాత జంతువులలో కేన్సరు వ్యాధికి కారణభూత మవుతున్న అనేక ట్యూమర్ కారక వైరసులను కనుక్కొ న్నారు. ఎలుకల క్షీర గ్రంథులలో కేన్సరు వ్యాధి కలిగిస్తున్న వైరస్సు, ఎలుకలు, చుంచులలో వివిధ రకాల లుకేమియా వ్యాధులు కలిగిస్తున్న కొన్ని రకాల వైర సలు, రొడెంట్ ఎలుకలను పోలిన జాతులు తదితర పరిశోధనాగార జంతువులలోవివిధ రకాల ట్యూమర్లకు కారణమైన పోలీయోమా వైరస మొదలైనవి ఈ విధంగా కనుక్కొ బడ్డాయి.

జాంకేతిక విజ్ఞానం వేగంగా వృద్ధి పొందడం, మంచి శక్తివంతమైన ఎలక్ట్రా న్ మైక్రోస్కోప్ సూక్ష్మ దర్శినులు రావడం, జీవ రసాయన శాస్త్రంలోనూ, ఇమ్యూనాలజీలోను కలిగిన విజయాలూ యీ రంగంలో యింకా యింకా అధికంగా పరిశోధనలకు హేతువుకావ డానికి అవకాశం కలిగించేయి

మనుష్యులలో వచ్చే కేన్సరు వ్యాధిలో వైరసలు పాత్ర ఏపాటిదో తెలుసుకోవడం ముఖ్య విషయం అనేక జంతువులలో వచ్చే ట్యూమర్లకు వైరసలే కారణమని రుజువు అయినా యీ సమస్య తల ఎత్తింది

పరిశోధకులు ఎడి. టమోనయస్ స్కీ జంకాకొందరు విదేశీ శాస్త్ర వేత్తలూ మానవుల అనేక ట్యూమర్ల నుంచి తీసిన పదార్థాలను ఎలక్ట్రానిక్ సూక్ష్మ దర్శినులలో పరిశీలిస్తున్నప్పుడు వైరసలు మాదిరివి కనిపించేయి. మానవుల ట్యూమరు ధాతువుల నుండి,తీసిన, పరిశుద్ధ రహిత పదార్థాన్ని బి ఎమ్. బిరోలెట్స్ పరిశో దనాగార జంతువులకు ఇంజక్షను చేయ డంతో వాటికి పోర్కామా, లుకేమియా వ్యాధులు వచ్చేయి. ఆరోగ్య వంతుల శరీ రం నుండి తీసిన కొన్ని వైరసలను ప్రవేశపెట్టి. పరిశోధనా గారపు జంతువు లలో ట్యూమర్లు కలిగించవచ్చునని పదేళ్ళ క్రితం కొందరు అమెరికను పరిశోధకులు నిరూపించారు.

కోళ్ళలో వచ్చే పొర్కోమాకు మాత్రమే పరిమితమవ్వకుండా పెరిగిన రౌయిస్ వైర సును ప్రవేశ పెడితే వివిధ జాతులకు చెం దిన, తరగతులకు చెందిన జంతువులలో కూడ ట్యూమరు కలుగుతాయని కనిపెట్టిన యిద్దరు సోవియట్ డాక్టర్లు ఎల్. ఎ. జల్బర్, జి. వి. స్వెత్ మొదలైన స్కీలకు కొన్ని విశ్లేషణ పోవియట్ ప్రభుత్వ బహుమతి లభించింది. ఆ వైరసే మానవ శరీర కణాలను కూడా మారిస్తుందని తెలి పింది. ఈ పరిశోధన ఫలితంగా వేటన్ రౌయూస్‌కు కొడి పర్కోమాలోని వైరసను కనుక్కొన్న ఎబర్యుయిడు ఏళ్ళకు, పేటుల్ ఇనుమతి వచ్చేరు.

ఇటీవల పరిశోధనలు వేగంగా జరు గుతూ. మానవుని ట్యూమరులో ఆధమం కొన్నింటికైనా కారణంగా ఉన్న వైరస లను త్వరగా తెలుసుకొగల మనిషిసూంది. సుబుమోలో వి.పి.లావిన్, ఆయనజటుబాగి మన్న పరిశోధనలు చాల ముఖ్యమని నా అభిప్రాయం. లుకేమియా రోగుల రక్తం నుంచి తీసి పడగలిన కణరహిత పదార్థా లను ప్రవేశ పెట్టడంద్వారా కోతులలో లుకేమియా వ్యాధి కలిగించేందుకు వారు ప్రయత్నం చేసున్నారు. వారి పరిశోధన లింకా పూర్తి కాలేదు. కాని, ఈ వ్యాధి నిచ్చే వైరసను వేరుచేసి రోజు అట్టే దూరంలో లేదని తోస్తుంది.

మానవులలో పొర్కోమా వ్యాధిని కలి గించే వైరసను వేరు చేయడానికి అమెరి కాలో డి. మార్టిన్, ఎస్. అలెక్జాండర్‌లు చేసిన పరిశోధనలు కూడా అవక్ జనకమైనవి.

బెర్కిట్ ట్యూమర్ అనేదానికి సంబం ధించిన వైరసల గురించి జరిగిన పరిశోధ నలకూడా చాలఆసక్తికరంగా ఉన్నాయి. అది ప్రధానంగా ఆఫ్రికాలో వస్తుంది దానిని గురించి అనేక దేశాల శాస్త్ర వేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు.

మానవుని ట్యూమర్లకూ వైరసలకూ సంబంధం ఉన్నదా అనే విషయమై పరి శోధన చాల దూరం పాగింది. త్వరలోనే దీనికి సంబంధించిన పెద్ద సమస్యలుకొన్ని యినాపరిష్కారం కాగలవని ఆశించవచ్చు

అయితే ఏదో ఒక ట్యూమర్ వైరసను వేరు చేయగలిగితే చెంబనే కేన్సరు సమస్యలన్ని పరిష్కారం అయిపోతాయను కోరాదు. అలాగని యీ పరిశోధనలకు విలువలేదనుకో కూడదు. ట్యూమరుకు కార ణమైన వైరసను వేరు చేయగలిగితేనయితే అవిర్దిష్ట ట్యూమరు రాకుండా నిరోధించే మార్గాలను రూపొందించే అవకాశం ఉన్న దని కేన్సరు రోగాన్ని నిగ్రహించే విష యమై జరుగుతున్న పరిశోధనలు చూస్తే కనిపిస్తుంది

ఇప్పటికీ కేన్సరు అంటు రోగమా కాదా అన్న ప్రశ్న ఉంది. ప్రాణహానికర ట్యూమర్లకు ఏ మాత్రం అంటు రోగం కావని స్పష్టంగా చెప్పవచ్చు. రోజా కేన్సరు రోగులతో సంబంధం కలిగిఉండే డాక్టరూ, నర్సులూ మొదలైన వారికి ఇత రుల కన్న ఎక్కువ సంఖ్యలో కాన్సరు రావడం లేదు. కేన్సరు ఏరకమ రోగ కారణాలనే అలోచనకు దీనితో ఎలా పొసగుతుంది?

జంతువులలో వచ్చే వైరస ట్యూమ రమ, ట్యూమరు కారక వైరసలు సంక్ర మించే పద్ధతులను చూస్తే, యీ వైరసలు గర్భస్థ దశలో తల్లి నుంచి బిడ్డకు సంక్ర మిస్తున్నట్లు కనిపిస్తున్నది. దీనిని బట్టి చిన్నప్పటి నుంచీ శరీరంలో ట్యూమరు కారక వైరసవుంటే అవకాశం ఉన్నదని అనుకొనవచ్చు అని ఉన్నంత మాత్రన దీనికి ప్రాణహానికర ట్యూమరు వచ్చి తీరు తుందని లేదు ఇదీ ఇప్పటియాంజ, మీజిల్సు మాదిరిగా వైరసు శరీరంలో ప్రవేశించి నంతో రోగం వచ్చి ప్రత్యక్ష సంబంధం యిక్కడ కనబడదు.

ఉదాహరణకు క్షీర గ్రంథుల కేన్సరు నుంచి ట్యూమర్ కారక వైరసు శరీరంలో చేరిన జంతువులకు చిన్నతనంలో రోగం రావడంలేదు. జీ వి తం ఉత్తరార్థంలో వస్తుంది, అంటే వైరసు శరీరంలో చేరడం ఒక్కటే చాలదు. కాన్సరు వెరగడంలో యింకా అనేక ఇతర కారణాలు కూడా ఉన్నాయి ట్యూమరు ఉన్నట్లు తెలిసిన జంతువులకు నిరంతరం కలిసి ఉన్న వారికి అజబ్బు అంటదంలేదని పరిశీలన లలో తెలిసింది. అలాగనే అంటు జాడ్యం కాదన్నంత మాత్రాన కేన్సరుకు కారణం వైరస కాదనడానికి వీలులేదు. వైరస్ కారణ సిద్ధాంతంమీదనే పెద్ద కేన్సరు పరిశోధన జరుగుతూంది.

నికొలాయ్ బోఖిన్

శోధన చాల దూరం పాగింది. త్వరలోనే దీనికి సంబంధించిన పెద్ద సమస్యలుకొన్ని యినాపరిష్కారం కాగలవని ఆశించవచ్చు

అయితే ఏదో ఒక ట్యూమర్ వైరసను వేరు చేయగలిగితే చెంబనే కేన్సరు సమస్యలన్ని పరిష్కారం అయిపోతాయను కోరాదు. అలాగని